# Bhimalapuram.co.in

# లైనక్స్ తో పరిచయము -ఆదేశములు[commands]

Contents


1 -ఆదేశములు[commands] 1

2 వెనక్కి 3


## 1 -ఆదేశములు[commands]

ఆంగ్లము తెలుగు

లైనక్స్ లోని ఆదేశములన్ని ఆంగ్లమున - కాపిటల్ కాని అక్షముల నుండును. ఆదేశమునకైన పదములో కొన్ని అక్రములైవి - లేక క్లుప్తి కరింపబడినవి - ఉదా|| " mv" - "move" నకు బదులుగ -"cpio" - "COpy In Out" నకు బదులుగ - "cp" - "copy" నకు బదులుగ. అనేక ఆదేశములను ఒకే వాక్యములో - ప్రతి అదేశాంతమున ";" తో - ఇవ్వ వచ్చును. ఉదా|| '" pwd;ls;gzip abc.txt; ls -lh; ". ఒక ఆదేశము చే వచ్చు ఫలితమును " |,<,> " వంటి చిహ్నముల సహాయముతో ఇతర ఆదేసముల ఉపయోగమునకు పంప వచ్చును. ఎక్కువగ వాడబడు లైనక్స్ ఆదేశములు-వాటి ఉపయోగములు

| COMMAND | MEANING AND REMARKS |
|---|---|
| ఆదేశము | అర్థము-వివరములు |
| 1. ls | list.విభాగములోని పత్రముల జాబితా నిచ్చును. |
| 2. ls -l | list long.విభాగములోని పత్రముల జాబితాని - వివరములతో ఇచ్చును. |
| 3. cp | copy.సంపుటమును -పత్రమును - మరొక స్థలములో - సంపుటములో నకలు చేయును. |
| 4. cd | change directory.వ్యవరించు విభాగమునుండి కదులును. - కోరినీ విభాగమునకు కదలిక కలుగును. |
| 5. mv | move.సంపుటమును/విభాగమును పేర్కొన్న స్థలమునకు/విభాగమునకు/సంపుటమునకు కదలించును. |
| 6. pwd | present working directory.ప్రస్తుతము వ్యవహరించుచున్న విభాగమును చూపించును. |
| 7. rm | remove.పేర్కొనబడిన సంపుటమును సాస్వతముగ తొలగించును. |
| 8. rmdir | remove directory.పేర్కొనబడిన విభాగమును - ఖాళిగ యున్న చో -సంప్పుటమును సాస్వతముగ తొలగించును. |
| 9. mkdir | make directory. పేర్కొన్న - క్రొత్త విభాగమును కల్పించును. |
| 10. cat | సునాయాసముగ ప్రవహించుచు - అంతమున నుండు భాగమును మాత్రము చూపించును. |
| 11. df | disk free.హార్డ్ డిస్క్ ,సీడి,డీవీడి, పెన్ డ్రైవ్ వంటి మాధ్యములలో నున్న ఖాళి స్థలము - పరిమాణమును తెలుపును. |
| 12. head | text filter. సంపుటము ప్రారంభమునుండి పేర్కొన బడిన పంకుతలను చూపును. |
| 13. man | manual pages.టిప్పణి - ముఖ్యమైన - అవసరమైన - అవి వ్యవస్తలో అమర్చబడినచో -వివరములను ప్రదర్శించును. |

| | |
|---|---|
| 14. su | substitute user. పేర్కొనబడిన యితర కార్యకర్త పని చేసుకొనుటకు [సరైన సంకేతము ఇచ్చిన తరువాత] వీలు కల్పించును. ఏ కార్యకర్తల పేరు లేనిచో వ్యవస్త ఎజమాని ”root” పని చేసుకొనుటకు [ సరైన సంకేత పదము ఇచ్చిన తరువాత] వీలగును. |
| 15. tail | text filter.సంపుటము అంతమునుండి పేర్కొన బడిన పంకుతలను చూపును. పంక్తుల సంఖ్యలను తెలపని యెడల 10 పంక్తులను[ఆంత్య భాగమునుండి] చూపించును. |
| 16. tar | TapeArchive.సులువుగ బదిలపరచి కావసినప్పుడు మరల వాడకమునకు వీలగు రూపమున - పేర్కొన్న - ఎన్నుకొన్న సంపుటములను-[పత్రములుచిత్రములు, వ్యాసములు],విభాగములను ఒక విశాల సంపుటమున నకలు చేయు విధానము. |
| 17. tr | transliterate.ఆంగ్లమున అక్షరముల శ్రేణి కోరినట్టు మార్పిడి చేయును - - A-Z ......a-z |
| 18. wc | word count. పేర్కొనబడిన సంపుటమున కోరినట్టుగ అక్షరములు లేక పదములు లేక పంక్తుల సంఖ్యలను వెల్లడించును. |
| 19. chmod | change permissions.సంపుటము/పత్రము - విభాగములకు సంబంధించిన అనుమతులలో సవరణలు - మార్పులు. |
| 20. cut | delete.ఇవ్వబడిన స్థానములోని అక్షరములు/సంఖ్యలను, లేక ఇవ్వబడిన నిలువు వరుసలను తొలగించును |
| 21. du | disk usage.వ్యవస్త[operating system]లో హార్డ్ డిస్క్ ,సీడి,డీవీడి, పెన్ డ్రైవ్ వంటి మాధ్యములలో నుపయోగింపబడిన పరింఆణమును తెలుపును. |
| 22. find | find.సూచించిన పదములను/సంపుటములను ప్రస్తుతము వ్యవహరించుచున్న విభాగములోఅన్వేషించి, కనిపించినచో వివరములు తెలియ జేయును. |
| 23. grep | global regular expression parse.సంపుటమున సూచింపబడిన రూపము గల పదములను/సంఖ్యలను చూపించును. |
| 24. gzip | GNU zip compression. సూచింపబడిన సంపుటము/విభాగమును -gzip పద్ధతి ప్రకారము -సంక్షిప్తముగ- - క్లుప్తముగ చేయును |
| 25. less | Prevents scrolling. పొడవైన వ్యాసము-సంపుటములో ముందు, వెనక ఇరువైపుల కదలికలతో కావలసిన భాగమును మాత్రము చూచుటకు వీలు కల్పించు ఆదేశము. |
| 26. more | Prevents scrolling. పొడవైన వ్యాసము-సంపుటములో నొక వైపు - ముందు వైపు -మాత్రము కదలికతో కావలసిన భాగమును మాత్రము చూచుటకు వీలు కల్పించు ఆదేశము. |
| 27. passwd | గుర్తింపుకు ఇవ్వబడు సంకేత పదమును మార్చుకొనుటకైన ఆదేశము. |
| 28. passwd [user-id] | యజమాని[root] తప్ప యితర కార్యకర్తల గుర్తింపుకు ఇవ్వబడిన సంకేత పదము ను యజమాని మార్చుటకు ఇచ్చు ఆదేశము. passwd xyz అను ఆదేశము xyz అనబడు కార్యకర్తకైన సంకేత పదమును మార్చుటకు వీలు కల్పించును. |
| 29. sed | StreamingEDitor.ఈ పరికరముతో సంపుటమున వివిధ భాగములో ఒక ఆదేశముతో అనేక మార్పులు-సవరణలు చేసుకొన వచ్చును. |
| 30. bc | background calculator. కాల్కులాటర్ ప్రారంభించుటకైన ఆదేశము.. |
| 31. nano | nano editor.nano అను పేరు గల editor ప్రారంభించుటకైన అదేశము. nano editor లో వ్యాసము వ్రాయ[type] వచ్చును; ఇతరస్థములనుండు పత్రములను నకలు చెసుకొన వచ్చును; తుదకు తయారైన విషయములను తగిన పేరుతో బదిల పరచుకొన వచ్చును. అవసైమన చో కావలసిన సంపుటములలో ” అతికించి”[ నకలు చేసుకొని], బదిల పరచుకొన వచ్చును. |
| 32. vim | vim editor. చాల విశిష్టత గలvim editor ప్రారంభించుటకైన అదేశము. vim editor లో వ్యాసము వ్రాయ[type] వచ్చును; ఇతరస్థములనుండు పత్రములను నకలు చెసుకొన వచ్చును; తుదకు తయారైన విషయములను తగిన పేరుతో బదిల పరచుకొన వచ్చును. అవసైమన చో కావలసిన సంపుటములలో ”అతికించి”[ నకలు చేసుకొని], బదిల పరచుకొన వచ్చును. |
| 33. gedit | GNU Editor. Opens geditor.ప్రతి లైనక్స్ విధాన్ములోను అమర్చబడియుండు geditor ప్రారంభించుటకైన ఆదేశము. vim, nano లలో నుండు అన్ని సదుపాయములు గల geditor న మరికొన్ని అదనపు సౌకర్యములు గలవు. |
| 34. mkisofs | సీడి, దీవిడిల లో అమర్చుకొనుటకు వీలుగ -తగిన ప్రతిబింబ రూపముగ - కావలసిన విషయములను తయారు చేయు ఆదేశము. |

| | |
|---|---|
| 35. play | టోటెంప్లేయర్ ద్వార ఆగ్, ఫ్లాక్ రూపములలో వున్న గాత్ర/సంగీత/సంభాషన గల సంపుటములను వినుటకు, avi,ogv రూపములో వున్న గాత్రము/సంగీతము శబ్దములతో గూడిన చలనచిత్రను వినుటకు/చూచుటకు వాడబడు అదేశము. |
| 36. awk | Awk or gawk utility. సంపుటమున - వ్యాసమున - ఒక ఆదేశముతోనే అనేక మార్పులు, సవరణలు చేసుకొనె వసతి గల విధానము. |
| 37. dmesg | Display Booting Message.వ్యవస్త ప్రారంబమగునప్పుడు జరుగు ప్రక్రియల చరిత్ర - కావలసినచో ఒక సంపుటముగ బదిల పరచుకొన వచ్చును. |
| 38. kill | Terminate the process.సూచించిన -ఒక /కొన్ని లేక అన్ని - ప్రక్రియలను నిలిపి వేయును. |
| 39. hostname | Name of the system. వ్యవస్త[operating system]కు ఇవ్వబడిన పేరును చూపించును. |
| 40. exit | Terminate.రస్తుతము జరుగుచున్న ప్రక్రియను నిలిపి వేయును. |
| 41. uptime | ప్రస్తితుత సన్నివేశము[present session] ప్రారంభమైనప్పటినుండి ఈ ఆదేశము ఇచ్చినప్పటి వ్రకైన సమయమును తెలుపు ఆదేశము. |
| 42. date | Time and Date. దినము, సమయము లను -[వారము,నిమిషములు,క్షములు, సంవత్సరము - వంటి వివరములతో] - చూపించును.. |
| 43. dump | Utility for taking backup. ఈ పరికరముతో - ఈ ఆదేశముతో - వ్యవస్త లోని లేక కావలసిన విభాగములలోని విషయముల/వివరముల నకలు తీసికొని బదిల పరచుకొన వచ్చును. |
| 44. rsync | Utility for taking backup.ఈ పరికరము/ ఆదేశముతో - వ్యవస్త లోని లేక కావలసిన విభాగములలోని విషయముల/వివరముల నకలు తీసికొని కావలసిన స్థలమున - ఈ వ్యవస్థలోనే - లేక ఇతర వ్యవస్థలలో బదిల పరచుకొన వచ్చును. |
| 45. nl | number lines. సంపుటములోని విషములను సంఖ్యలు గల పంక్తులతో చూపించును.. |
| 46. split | cut the file. సంపుటమును చిన్న భాగములుగ విభజించును.. |
| 47. col | Column. నిలువు వరుసలతో వున్న సంపుటమును సాదారణ రూపము గల గద్యముగ మార్చును. |
| 48. tree | వ్యవస్త- లేక విభాగముల లోని సంపుటములను వంశావళి రూపమున ప్రదర్శించును.. |

ఈ ఆదేశములకు అనేక ఉపసర్గములు గలవు, సంబంధించిన ఆదేశము ను "-helpసహయము" అను పదము తో ఇచ్చిన - లేక "man- info" అను పదములతో జారి చేసిన - ఆ ఆదేశమునకు వర్తించు సూచనలు, వివరములు లభించును. "ls -help" అను ఆదేశము జారి చేసిన ls నకు సంబందించిన సూచనలన్ని కనబడును. "man tar" లేక "info tar" అను ఆదేశములు "tar" నకు సంబందించిన వివరములను చూపును .

## 2 వెనక్కి

పరికరములు ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

సూచికలు ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

బీఎస్డీ ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

లైనక్స్ ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

విభాగము ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు

ప్రవేశము ఆంగ్లము తెలుగు తెలుగు లిపి లేదు